# ஸ்ரீ இராமர் ஆலயம்

## மஹா ஸம்ப்ரோக்ஷணம்

# శ్రీరామ ఆలయం

## మహా సంప్రోక్షణ పత్రిక

# SREE RAMAR TEMPLE

## MAHA SAMPROCHANAM

10-6-2018



Kuala Perak Estate / கோலப்பேராக் தோட்டம்

KOPERASI NLFCS BERHAD



శ్రీరామ జయం

శ్రీ సీతా లక్ష్మణ భరత శతృఘ్న హనుమత్ సమేత శ్రీ రామ చంద్ర పరబ్రహ్మణే నమ:

# శ్రీరామ ఆలయము

## కోలాపేరాక్ తోట, 21-వ మైలు, బాగాన్‌డత్తో రోడ్డు, పేరాక్ రాష్ట్రము, మలేసియా

## విమాన అష్టబంధన

# మహా సంప్రోక్షణ మహోత్సవ ఆహ్వాన పత్రిక

శ్లో॥ శ్రీరామా! రఘునందనా రఘుపతి సీతామనోనాయకా
కారుణ్య భయదాన హస్తవరదా – కాకుత్థ్సవంశోద్భవా!
దారిద్ర్యంధతమి ప్రతాసహరణా – తత్త చంద్రోదయా!
రారా నామదిలో వసించు కృపతో రక్షింపరా మ్రొక్కెదన్!

శ్లో॥శ్రీ రాఘవం దశరధాత్మ మప్రమేయమ్
సీతాపతిం రఘుకులాన్వయ రత్నదీపమ్ ।
ఆజాను బాహు మరవింద దళాయతాక్షం
రామం నిశాచార వినాశకరం నమామి ॥

శ్లో॥ స్వసి ప్రజాభ్య: పరిపాళ యంతామ్
న్యాయ్యేన మార్గేణ మహిం మహీశా ।
గో బ్రహ్మణేభ్య: శుభమస్తు నిత్యమ్
లోకా స్సమాస్తా సుఖీనో భవస్తు !!

శ్లో॥ మంగళం రామచంద్రాయ మహానీయ గుణాబ్ధమే
చక్రవర్తి తనూజాయ, సార్వాభౌమాయ మంగళమ్ ॥

శ్లో॥ శ్రియ: కాన్తాయ కళ్యాణ నిధయే నిధయేంర్థినాం ।
శ్రీ వేంకటనివాసాయ నివాసాయ మంగళమ్ ॥

శ్రీమత్ అఖిలాంధకోటి బ్రహ్మాంధ నాయకా; అవతారపురుషా శ్రీరామచంద్రా; ముల్లోకాల ఆదర్శపురుశా పరబ్రహ్మణే; కళ్యాణ గుణాలాయ; పరిపూర్ణాయ శ్రీ రామ అవతారా! శిష్టజనుల రక్షక, అష్టకష్టాలు తీర్చే శ్రీరామా, శ్రీమత్ నారాయణాయని యీ దివ్య ప్రపంచములో అనేక అవతారములు తీసి అవతరించాక; యిన్ని అవతారములలో శ్రీరామ అవతారము మహా త్రిష్టమైనది. ఈ అవతారాన్ని పూర్ణ అవతివఆరమందురు. సకల రూపనామములతో యావత్ ప్రపంచాన్నీ పోషిస్తూ అనేక ఆలయములలో సాక్షాత్తుస్వరూపములతో అభయమిస్తున్న శ్రీరామా!

శ్లో॥ రామనామ విభేద్యస్తు లక్షకోటి శాతావధి ॥
ఏకైక మక్షరం పుంసాం! మహోపక నాశనం ॥

శ్రీరామానామాన్ని లక్షసార్లో, కోటిసార్లో వ్రాస్తే అందులో ఒక్కొక్క అక్షరం మహాపాపాలను కూడా తరిగించును. ఇది సాక్షాత్తు ఆ శంకరుడు జగజ్జనని అయిన పార్వతితో యీ మాటలు చెప్పారని పురాణములు, వేదములు తెల్పుతున్నవి.

రామ: అనే పేరుకైన అర్ధములను తెలుసుకొనుటకు ప్రయత్నించుదాము.
**రా** : అంటే పాపాలు
**మా** : అంటే నాశనంచేయుటు

మొత్తానికి రామా అంటే పాపములు నాశనం చేయుట. ఇంతటి విశిష్టతగల రెండు అక్షరములు ప్రజల జీవిత అభివృద్ధికి విశిష్టమైనది. ప్రయోగమైనది. శ్రీ మహావిష్ణువు యొక్క ఏడవ అవతారం. శ్రీరామచంద్రుడు పరిపూర్ణ అవతార పురుషుడు.

మలేసియాలో వశించు మహాజన భక్తుల అష్టకష్టములు తొలగించి, శిష్టజనుల రక్షణకై సాక్షాత్తు పరబ్రహ్మాయైన శ్రీ రామచంద్రమూర్తి సీతా మాతతోను, తమ్ముడు లక్ష్మణ సమేతుడై, శ్రీ హనుమంతుడు, విఘ్నేశ్వరుడు సమేతంగా టెలుక్ ఇంతాన్ నగరమునుండి 20 మైలు దూరములో గల దేశీయ భూమి నిధి ఆర్థిక సహకార సంఘమునకు స్వంతమైన కోలాపేరార్ తోట 21-వ మైలు (బాగాన్‌డత్తో రోడ్డు) లో గల రామాలయములో కొలువుదీరి యున్నారు.

**ఈ ఆలయములో శ్రీరాములవారి మహా సంప్రోక్షణ ఉత్సవము స్వస్తిశ్రీ మంగళకరమైన విళంబినామ సంవత్సరము, జ్యేష్ఠమాసం (అధిక) 20-వ తేదీ (10.6.2018) ఆది వారము కృష్ణపక్షము ఏకాదశి తిథి అశ్వని నక్షత్రము సిద్ధయోగము కూడిన శుభ సమయము ఉదయము గంట 9.39 గంటలకు పై 11.36 గంటలలోగా కటక లగ్నము నందు జరుగనున్నది. భక్తజనులందరూ పాల్గొని మహోత్సవమును జయప్రధం చేయుటతో శ్రీరాములవారి ఆశీస్సులు పొందగలరని ఆశించుచున్నాము.**

## కార్యక్రమములు

| తేదీ/దినము | కాలము | కార్యక్రమము |
|---|---|---|
| జ్యేష్టమాసము 23<br>6.6.2018<br>(బుధవారం) | ఉ॥ 9.00-12.00 | సంకల్పం, వాస్తు హోమం,పుణ్యావసనం, నవకళశ ఆవాహణం, అగ్నిప్రతిష్ట అగల్మషహోమం, సుదర్శణహోమం, పూర్ణాహుతి, ప్రసాదమునొసంగుట. |
| | సా॥ 5.00-రా॥ 10.00 | ఆచార్యుల ఆహ్వానం, భగవత్ ప్రార్థన, వేద ప్రబంధ ఆరంబం,యజమాన సంకల్పం, పుణ్యావసనం, మృత్‌సంగీరగణం, అగ్ని మదనం,అంకురార్పణం, సకల గుండములలో అగ్నిప్రతిష్ట, కుంబపూజ ధ్యానం, కలాకర్షణం, కుంబములు యాగశాల ప్రవేశము, రక్షబంధనం, పంచసూత్ర హోమం, మహాశాంతి హోమం, పూర్ణాహుతి, తిరువారాదనం, వేద విన్నము, ప్రబంధసేవ (సాత్రుపద్దతి),యజమానుల మర్యాద, ప్రసాదము నొసంగుట. |
| జ్యేష్టమాసము 24<br>7.6.2018<br>(గురువారం) | ఉ॥ 7.30-12.00 | పుణ్యావసనం, కాలశాంతి, తిరువారాధనం, మహాశాంతి హోమం, పంచషుంద హోమం, అగ్ని ఆరాధనం, పూర్ణాహుతి, తిరువారాధనం, వేద విన్నపము, ప్రబంధ సేవ, దీపారాధన, యజమానుల మర్యాద, ప్రసాదము నొసంగుట. |
| | సా॥ 5.30-రా॥ 9.00 | పుణ్యాహం, తిరువారాధనం, సర్వదేవార్చన, కుంబ శయనం, హోత్రం, మహాశాంతి హోమం, సకల గుండాలలోనూ ప్రధాన హోమం, పూర్ణాహుతి, యాగశాల విశేష తిరువారాధనం, దీప హారతి, వేధ ప్రబంధములు పఠన, యజమానుల మర్యాద, ప్రసాదము నొసంగుట. |
| జ్యేష్టమాసము 25<br>8.6.2018<br>(శుక్రవారం) | నూనెకాపు | ఉదయము 9.00 మొదలు రాత్రి 9.00 వరకు |
| | ఉ॥ 8.30-9.00 | పుణ్యావసనం, కాలశాంతి ఆరాధన, అగ్నిఆరాదనం, మహాశాంతి హోమం, రాజగోపుర విమాన సకల గుండములలోనూ పొందు పరచుట, ప్రమాన హోమం, పూర్ణాహుతి, తిరువారాదనం, దీపహారతి, వేద పురంద పఠణ, హారతి, యజమానుల మర్యాద, ప్రసాదము నొసంగుట. అష్టబంజదనం పఠణ. |

| | | |
|---|---|---|
| | సా॥5.30-రా॥9.00 | పుణ్యావసనం, అగ్ని ఆరాధన, సంద్యారాధన, మహాశాంతి హోమం, సకల గుండములలోను ప్రార్థన హోమం, పూర్ణాహుతి, విశేష తిరువారాధనం, దీపారాధన, వేద ప్రబంధముల పఠణ, హారతి, యజమానుల మర్యాద, ప్రసాదము నొసంగుట. |
| జ్యేష్టమాసము 26<br>9.6.2018<br>(శనివారం) | ఉ॥8.00-మ॥12.00 | పుణ్యావసనం, కాల శాంతి ఆరాధన, ఆదివాసత్రయ ఆహ్వాన హోమం, నవకళశ ఆహ్వానం, అగ్ని ఆరాధనం, మహాశాంతి హోమం, సకల గుండములలోనూ ప్రధాన హోమములు, విష్ణు విశేష తిరుమంజనం, మహాశాంతి, విశేస పూర్ణాహుతి, ప్రధాన గుండంలో పూర్ణాహుతి, తిరువారాదనం, వేద ప్రబంద పఠన, మహాశాంతి ఘటము బయలుదేరి ప్రధాన ఉత్సవ మూర్తులు అందరికీ ఆవాహనం. తిరుమంజనం హారతి, యజమానుల మర్యాద, ప్రసాదము నొసంగుట. |
| | మ॥3.00-రా॥10.00 | పుణ్యావసనం, సంధ్యా తిరువారాధనం, విశేష శయనాదివాసం,తిరువా రాదనం, సకల గుండములలోనూ ప్రధాన హోమం, ప్రధాన గుండములో విశేషహోమములు, ప్రధానగుండములో వషోత్రా (పంచసూక్త హోమం) పూర్ణాహుతి యాగశాల విశేష తిరువారాధనం, వేధ ప్రబంధముల పఠణ, హారతి, ప్రసాధము యజమానుల మర్యాద, ప్రసాదము వినియోగించుట. |
| జ్యేష్టమాసము 27<br>10.6.2018<br>(ఆదివారం) | ఉ॥6.00-11.00 | విశ్వరూపం, సుప్రభాతం, పుణ్యావసనం, గోపూజ, అగ్ని ఆరాధనం, ప్రధాన హోమం, పంచాంగినీ సమర్పణం, మహాపూర్ణాహుతి, యాత్రా షోడాశ దక్షిణ దానం, ఘటములు బయలుదేరుట.ప్రసాదము నొసంగుట |
| | ఉ॥11.00 | నూతన రాజగోపురము, విమాన కలశ మహా సంప్రోక్షణం. |
| | ఉ॥11.30 | మూలస్థానమునందు పెద్ద పెరుమాల్ ప్రతిష్ట. తిరువారాదనం, బ్రహ్మోత్సవం, అక్షతల ఆశీర్వాధం, కొనియాడుట. యజమానులు, అధికారుల మర్యాద. ప్రసాదము నొసంగుట, సర్వ దర్శనం. |
| | సా॥ 6.00 | సీతా కళ్యాణ ఉత్సవం |
| | రా॥ 8.00 | రథ ఊరేగింపు. |



మలేసియా దేశం, పేరాక్ రాష్ట్రంలో, దేశీయ భూమినిధి సహకార సంఘమునకు
స్వంతమైన కోలాపేరాక్ తోటలో వెలసిన

# శ్రీరాములవారి ఆలయ చరిత్ర

శ్రీరామ చంద్రమూర్తి పవిత్ర చరిత్రను దక్షిణ ఆసియా దేశాలలో వ్యాపింపజేయుటకు అతిపెద్ద దేవాళయమును నిర్మించాలని మలేసియా భారతీయుల పితగా గొనియాడబడిన తున్ వి.టి. సంబంధన్ గారు సంకల్పించుకున్నారు.

తున్ వి.టి. సంబంధన్ గారు మలేసియా ఇండియన్ కాంగ్రెస్ అధ్యక్షులుగాను, కేబినెట్ మంత్రి గాను పలు పదవులలో వుండేవారు. తోటలలో కలకాలంగా కష్టపడి జీవనోపాది చేసుకుంటూ కాలం గడుపుతున్న భారతీయులు వారు పని చేసుకుంటున్న తోటలు ముక్కలవడంతో పలు బాధలు అనుభవించారు. వారి బాధల నివారణకు మలేసియాలో తున్ సంబంధన్ గారిచే స్థాపించబడినదే దేశీయ భూమి నిధి సహకార సంఘము. ఈ సంఘము కొన్న కోలాపేరాక్ తోటలో వెలసినదే మన రామాలయము.

1977-లో భారత దేశము, తమిళ్‌నాడు రాష్ట్ర మహాబలిపురమునకు చెందిన ఆలయ చిత్రకారులైన శ్రీ కె. త్యాగరాజు గారు ఆలయ రూపురేఖలు చిత్రీకరిండగా శిల్పకలలో అగ్రజుడైన శ్రీ కోవాన్ మేఘ నాధన్ గారు 1977 సెప్టెంబరు నెలలో ఒక శుభ దినమున దేశీయ భూమి నిధి సమకార సంఘ పితా మహులైన తున్ వి.టి. సంబంధన్ (అమరులు) మరియు ఈ సంస్థను కంటికి రెప్పలా కాపాడుతున్న రక్షకులు తాన్ శ్రీ కే.ఆర్. సోమసుందరం గారు, అమరులైన కె.కె. సామి గారు, శ్రీ వి. మీనాక్షి సుందరం గారు మరియు సహకార సంఘ డైరెక్టర్లు ఉమ్మడి కృషితో ఆలయ నిర్మాణముకు పునాది వేసారు.

ఆలయ నిర్మాణపని ప్రారంబించిన రెండు సంవత్సరములకు పిదప తున్ వి.టి. సంబంధన్ గారు (దివి 18.5.1979) పరమపదించారు. తున్ వి.టి.సంబంధన్ గారి కలలు నెరవేర్చుటకు శ్రీ రామ చంద్ర మూర్తి ఆలయమును నిర్మించుటకు దేశీయ భూమి నిధి సహకార సంఘ రక్షకులైన టాన్ శ్రీ కే.ఆర్. సోమ సుందరం గారు ఆలయ నిర్మాణ బరువు, బాధ్యతలు స్వీకరించారు.వారితో ఈ సంస్థ డైరెక్టర్లందరికీ ఈ ఘణత చెందుతుంది.

దక్షిణ భారత దేశపు తమిళనాడు రాష్ట్రము నుండి 30 మందికి పైగా శిల్పకారులు రప్పించబడ్డారు. ఈ శిల్ప కారుల చేతి నైపుణ్యంతో ఆలయములోని శిల్పాలన్నీ అతి సుందరంగా ప్రాణపతిష్ట పొందినవి.

శిల్పకళ శాస్త్ర నిపునులైన శ్రీ కో. వాన్‌మీగనాధన్ గారి చిత్రరూప శిల్పకళలు, మండపము, విమానము, మహామండపము, గోపురము, గరుడ సన్నిది, భలిపీఠము, విశేష స్థూలస్థంబము, మొదలగునవి శాస్త్ర సంప్రదామములతో నిర్మించబడినవి. ఒక్కొక్క నల్లరాతి స్థంబంలో నాలుగు శైవ-వైష్ణవ శిలల రూపురేఖలతో చిత్రీకరించబడిన మహా మండపమును మోసేశక్తి గల ఇర్వైనాలుగు నల్లరాతి స్థంబములను నిర్మాణించారు.

ఆలయ మూలస్తానములో శ్రీరామ, సీతమ్మ, లక్ష్మణులవారు, హనుమంతులవారు మొదలగు దేవతామూర్తుల శిల్పాలు ప్రతిష్టించారు. మరియు పంచలోహములతో కూడిన ఉత్సవమూర్తిని కూడా ప్రతిష్టించారు.

శ్రీరాములవారి దేవాలయ మహాసంప్రోక్షణము (మహాకుంబాభిషేకము) గత 1989, మే నెల 25-వ తారీఖున తమిళనాడు రాష్ట్రమునకు చెందిన శ్రీ శాంబశివాచారి గారిచే వారి అధ్యక్షతన ఏడుగురు బట్టాచార్లును కలిసి పై మహాసంప్రోక్షణము (మహాకుంబాభిషేకము) వైభవంగా జరిపించారు.

శ్రీరామ దేవాలయము ఇపుడు రెండవ విడతగా శ్రీ గణపతి సన్నిది, శ్రీ లక్ష్మణ సన్నిది మరియు శ్రీ ఆంజనేయ స్వామి సన్నిది నిర్మాణ పనులు పూర్తిచేసుకుని మహాకుంబాబిషేకము జరుపబడుచున్నది.

ఆలయప్రాంగాణములో రామాయణ గాథ నల్లరాళ్ళపై చెక్కించుట: ఆలయ విస్తరణ మూడవ విడతగా రామాయణ చరిత్రను శిల్పములుగా మల్చబడుచున్నది. ఇంతవరకు ఈ తూర్పాషియా దేశాలలో ఏ దేశానా లేనటువంటిదిగా అపురూపంగా తయారుచేయబడుచున్నది. రామాయణ కావ్యమును 98 విధాల రూపాలంకారాలతో అమర్చి ఒకొక్క రూపకల్పణ 41/2X23/4 కొలతలతో నల్లరాళ్ళతో మలచి ఆలయ చుట్టూ ప్రదర్శనకు ఏర్పాటుచేయుచున్నారు.తమిళనాడుకు మహాబలిపురం చిత్రకళ నిపుణులు, మాస్టర్స్ మరియు స్కల్‌ట్కౄ ఈ కార్యములో నిమగ్నులై వున్నారు.

అందరికీ శ్రీరామచంద్ర ప్రభువులవారి కరుణా కటాక్షము ప్రాప్తించుగాక!

ఓమ్ శ్రీరాం, జయరాం, జయ జయ రాం.

# KOPERASI NLFCS BERHAD
## LIST OF BOARD OF DIRECTORS

1. **YG.BHG.TAN SRI DATO' DR.K.R.SOMASUNDRAM**
   *PSM., DPMS., AMN., JP., Ed.D*
   CHAIRMAN

2. **YG.BHG.DATUK B.SAHADEVAN**
   *PJN., SSA., PPT., ANS*
   MANAGING DIRECTOR / SECRETARY

3. **YG.BHG.DATO' BALARAM A/L PETHA NAIDU**
   *DSDK., AMN., AMK., JP*
   VICE CHAIRMAN

4. **ENCIK PAIDANAIDU A/L KALA RAMASAMY**
   *PMC*
   HON. TREASURER

5. **Y.BHG.TAN SRI DATO' DR. MARIMUTHU A/L THANGAVELOO**
   *DSDK., SDK., KMN*

6. **ENCIK V.KESAVAN A/L VERAN**
   *AMN., PPN*

7. **Y.BHG.DATO' VENGADESAN A/L PALANISAMY**
   *DIMP*

8. **ENCIK S.SUBRAMANIAM**
   *KMN*

9. **ENCIK MUTHUVELU A/L THANGAVELU**
   *PMC*

10. **DR.S.KANAGASABAI A/L SOKALINGAM**
    *PMP*

11. **ENCIK V.THAMASEGARAN A/L VIATHAINATHAN**
    *SSA., PMC*

12. **Y.BHG.DATO' PARASURAMAN A/L SANASAMY@SINNASAMY**
    *DSDK., SDK., PPN., PJK., BKM., PJ*


13. **ENCIK PITCHAY A/L MUTHUSAMY**
    *PPN., PJK., BTT*

14. **ENCIK P.MATIVANAN**
    *ANS., PJK., PMC*

15. **ENCIK KENAS A/L RAJOO**
    *PPN., PMP*

**DATO' RAJ SOMASUNDRAM : CHIEF EXECUTIVE OFFICER**
*DIMP., PMC*





SOLE VISION advertising & design
t: +6 012 3709 333 f: +6 03 6134 8117
e: solevisiondesign@gmail.com
www.solevisionads.com